## రెడ్‌హిల్స్‌లో నీటి సరఫరా పునరుద్ధరణ

సిటీబ్యూరో, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ): గ్రేటర్ పరిధిలోని రెడ్‌హిల్స్ రిజర్వాయర్‌కు ఆసిఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్స్ నుంచి నీటి సరఫరాకు సంబంధించి రెడ్ హిల్స్ వద్ద ధ్వంసమైన 825 ఎంఎం డయాపీఎస్‌సీ గ్రావిటీ మెయిన్‌లైన్‌ను ఆదివారం జలమండలి సిబ్బంది పునరుద్ధరించారు. ఈ అత్యవసర మరమ్మతు పనులను జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. మరమ్మతుల తర్వాత ఆ ప్రాంతంలో పాడైన, తొలగించిన పైపులను వెంటనే అక్కడి నుంచి తరలించాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను అశోక్‌రెడ్డి ఆదేశించారు. నీటి సరఫరా, మురుగునీటి నెట్‌వర్క్ కోసం పైప్ లైన్ల వివరాలను జీఐఎస్ నమోదు చేయాలని ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. అత్యవసరంగా మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి సరఫరా పునరుద్ధరించడానికి పనులు చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. పనులు పూర్తి కావడంతో రెడ్ హిల్స్ రిజర్వాయర్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా యథావిధిగా జరుగుతున్నది.

## మృదంగ విద్వాంసుడు ఎల్లా వెంకటేశ్వరరావుకు సన్మానం

పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

రవీంద్రభారతి, డిసెంబర్ 15: భారతీయ శాస్త్రీయ సంగీతానికి ఎల్లా వెంకటేశ్వరరావు చేసిన కృషి అమోఘమని, మృదంగ ప్రపంచంలో ఒక మార్గదర్శకుడని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో ప్రముఖ మృదంగ సంగీత విద్వాంసుడు ఎల్లా వెంకటేశ్వరరావుకు ఆయన శిష్యబృందం ఆదివారం ఘనంగా జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జూపల్లి కృష్ణారావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి (ఏపీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, పలువురు సంగీత విద్వాంసులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఎల్లా వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఎల్లా వెంకటేశ్వరరావు దేశ విదేశాల్లో తన అద్భుతమైన మృదంగ ప్రదర్శనలతో ఎంతో మందిని అలరించిన గొప్ప సంగీత మృదంగ విద్వాంసుడని కొనియాడారు. పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు సంగీత రంగానికి 75 ఏళ్లుగా చేసిన విశిష్ట సేవలకు గాను ఆయన శిష్య బృందం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎల్లా వెంకటేశ్వరరావు సంగీత మృదంగ విద్వాంసుడుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా ఎన్నో ఏండ్లు పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని చెప్పారు. అంతే కాకుండా ఆయన ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక వేత్త కోస్టల్ ఇండియా డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జీవీఆర్ శాస్త్రి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, మేడిపల్లి దక్షణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326616

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426.
NT-339397

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899.
NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-326901

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420.
NT-326810

★Limited Offer: కేవలం 2,75,000 రూ.లకు 121 Sq.yards (Gunta) Aleru కొలనుపాక దగ్గర 4 మామిడి చెట్లు, G + Community Free Maintain with Registration, 5 Sarees Free. Contact: 8121107121.
NT-337704

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price.
NT-327353

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172.
NT-326911

WANTED

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961.
NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670.
NT-339207

CHANGE OF NAME

★I, SARFARAZ, S/o: Memon Abdul Majeed R/o. 22-3-170, Darab Jung Lane, Yakutpura, Hyderabad, TG-023, Change My Name AS "MOHAMMED SARFARAZ
NT-337751

★I, MOHAMMED SARFARAZ, S/o: Memon Abdul Majeed R/o. 22-3-170, Darab Jung Lane,Yakutpura, Hyderabad, TG-023, Change My daughter Name From "NABEELA (Old Name) TO NABEELA FATIMA (New Name)
NT-337708

LOST

★I, OM PRAKASH BANE, S/o. LATE SRI. MADHUKAR BANE, R/o. H.No. 23-71, Giri Nagar, Near IDPL Colony, Balanagar, Medchal Malkajgiri District, Telangana-500037. Lost My Sale Deed Document. No. 3928/1988, This property is in the name of Basireddy Krishna Murthy, Lost while I was travelling from Giri Nagar to IDPL, Balanagar on 07-11-2024. if anyone found please contact. Ph: 9346957506
NT-338981

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్లు... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్ ప్రకటన ఇవ్వండి..

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, Cell: 9848077857

సికింద్రాబాద్ : 9182777805 | ఎల్.బి.నగర్, మన్సూరాబాద్ : 9182777209 | అమీర్‌పేట్, పంజాగుట్ట : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

# ఆ కేంద్రం.. గ్రూప్-2 అభ్యర్థులకు శాపం

- కేజీ రెడ్డి, గ్లోబల్ ఇంజినీరింగ్‌లో పార్కింగ్‌కు.. పరీక్ష కేంద్రానికి అర కిలోమీటరు దూరం
- ఏర్పాట్లు చేయని అధికారులు
- నిమిషం ఆలస్యమైనా అనుమతించని నిర్వాహకులు
- తీవ్ర అసహనం వ్యక్తం చేసిన అభ్యర్థులు

సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): నగర శివారులోని మొయినాబాద్‌లో కొన్ని 'గ్రూప్-2' పరీక్షా కేంద్రాలు అభ్యర్థుల పాలిట శాపంగా మారాయి. ఆ కేంద్రాల్లో పరీక్షలు రాయాలంటే అభ్యర్థులు, వారి వెంట వచ్చిన కుటుంబసభ్యులు అర కిలోమీటరుకు పైగా నడవాల్సిందే. సొంత వాహనాలున్నా, క్యాబ్‌లో వచ్చినా అరకిలోమీటరు దూరంలోనే వాహనాలను పార్క్ చేసి పరీక్షా కేంద్రాలకు నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి. ఇది ఎక్కడో మారుమూల గ్రామంలో అనుకుంటే పొరపాటే. మహానగరానికి ఆనుకుని ఉన్న మొయినాబాద్‌లోని కేజీ రెడ్డి, గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల గ్రూప్-2 ఎగ్జామ్ సెంటర్లలో నెలకొన్న దుస్థితి. వివరాల్లోకి వెళితే... మొయినాబాద్‌లోని కెజి.రెడ్డి, గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆదివారం గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థుల వాహనాలకు సరైన పార్కింగ్ స్థలంలేదని పోలీసులు పరీక్షా కేంద్రానికి అరకిలో మీటరుకు పైగా దూరంలోనే పార్క్ ఏర్పాటు చేయించారు. దీంతో పరీక్ష రాసే అభ్యర్థులు, వారి వెంట వచ్చిన కుటుంబసభ్యులు గత్యంతరం లేక దాదాపు 700 మీటర్ల దూరంలోనే వాహనాలను పార్క్‌చేసి కాలినడకన పరీక్షా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చిందని అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని ఒక పక్క టీజీపీఎస్‌సీ అధికారులు నిబంధనలు విధిస్తుండగా.. మరో పక్క పోలీసులు అభ్యర్థుల వాహనాలను పరీక్షా కేంద్రానికి అరకిలోమీటర్ దూరంలోనే నిలిపి వేయడమేంటని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. వాహనాలు పార్క్ చేసిన ప్రాంతం నుంచి పరీక్షా కేంద్రానికి కాలినడకన చేరుకునేందుకు దాదాపు 10 నిమిషాల సమయం పడుతుందని, దీని వల్ల వివిధ కారణాలతో చివరి నిమిషంలో పరీక్షా కేంద్రానికి చేరుకునే అభ్యర్థులు 'నిమిషం నిబంధన'కు బలై సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోలేని పరిస్థితి లేకపోలేదని, గతంలో అక్కడ జరిగిన పలు పోటీ పరీక్షలు, టీజీపీఎస్‌సీ పరీక్షలు రాసిన పలువురు అభ్యర్థులు ఈ అరకిలోమీటర్ నడక కారణంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేని సందర్భాలున్నట్లు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

### పార్కింగ్‌లేని కేంద్రాలు ఎందుకు?

గ్రూప్-1, గ్రూప్-2 వంటి పరీక్షా కేంద్రాలకు పరీక్షలు రాసే అభ్యర్థులు దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఇందులో భాగంగా చాలా మంది అభ్యర్థులు సొంత వాహనాలపై చేరుకోగా మరికొందరు క్యాబ్‌లు, ఆటోల్లో వస్తారు. అయితే పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులకు సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత అటు సెంటర్ నిర్వాహకులు, టీజీపీఎస్‌సీ అధికారులు, పోలీసులపైన ఉంటుంది. కానీ అధికారుల మధ్య కొరవడిన సమన్వయ లోపం వల్ల గత కొంత కాలంగా పార్కింగ్ సౌలభ్యం లేని కేజీ.రెడ్డి, గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రూప్-1, గ్రూప్-2 వంటి ప్రతిష్టాత్మకమైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పార్కింగ్ స్థలం లేని కళాశాలల్లో ఎగ్జామ్ సెంటర్లను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### స్థలం లేకనే దూరంగా పార్కింగ్

కెజి.రెడ్డి, గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలు ఇరుకైన సందులో ఉండటం, అక్కడ సరైన పార్కింగ్ స్థలం లేకపోవడం వల్లనే వాహనాలను కొంత దూరంలో పార్కింగ్ చేయిస్తున్నాం. ఈ రెండు పరీక్షా కేంద్రాలు ఇరుకైన సందులో ఉండటం, అక్కడ పార్కింగ్ స్థలం లేకపోవడంతో అభ్యర్థులందరూ ఒక్కసారిగా వాహనాలతో వస్తే తీవ్ర ట్రాఫిక్‌జామ్ ఏర్పడే అవకాశముంది. దీంతో అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేరు. అందుకని వారికి ట్రాఫిక్ ఆటంకాలు ఏర్పడకూడదనే అభ్యర్థుల వాహనాలను పరీక్షా కేంద్రాలకు కొంత దూరంలోనే నిలిపివేస్తున్నాం. పరీక్షకు గంట ముందుగా వచ్చిన అభ్యర్థుల వాహనాలను మాత్రమే దూరంగా పార్క్ చేయిస్తున్నాం.. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థుల వాహనాలను మాత్రం పరీక్షా కేంద్రం వరకు అనుమతిస్తున్నాం. అవసరమైతే స్వయంగా తమ సిబ్బందితో పోలీసు వాహనాల్లో పరీక్షా కేంద్రాలకు చేరవేసేలా చర్యలు చేపట్టాం. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఆదివారం గ్రూప్-2 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచి నేను స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి, అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాను. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సంబంధిత ఠాణాకు చెందిన సీఐ, ఎస్‌ఐ స్థాయి అధికారులు బందోబస్తు చర్యలు నిర్వహిస్తున్నారు.

– డీసీపీ చింతమనేని శ్రీనివాస్

## ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగమే పునాది

నల్సార్ లా యూనివర్సిటీ వీసీ ప్రొ.శ్రీకృష్ణ దేవరావు

కేశవ్ మెమోరియల్ లా కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, అధ్యాపకులు, సిబ్బంది

హిమాయత్‌నగర్, డిసెంబర్ 15: ప్రజాస్వామ్య వ్యవస్థకు దృఢమైన పునాదిగా రాజ్యాంగం నిలుస్తుందని నల్సార్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎల్.నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లోని ఆడిటోరియంలో '75 ఏండ్ల భారత రాజ్యాంగం- గతంలోని సవాళ్లు, భవిష్యత్‌ను ముందుకు తీసుకువెళ్లడం' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండు గడిచినా దేశ ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ప్రజల సౌకర్యార్థం ఉన్న న్యాయ చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఓయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రాంప్రసాద్, కాలేజీ ఉపాధ్యక్షుడు నరసింహరావు, డైరెక్టర్ నాగేశ్వరరావు, కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్ సర్వీసింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బండ్లగూడ, డిసెంబర్ 15: ఓ కారు సర్వీసింగ్ సెంటర్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. వివరాలిలా ఉన్నాయి. అత్తాపూర్ హైదర్‌గూడలోని నెక్స్ట్ జెన్ కార్ సర్వీసింగ్ సెంటర్‌లో నాలుగు కార్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఒక కారు పూర్తిగా దహనం కాగా, మరికొన్ని కార్లకు మంటలు ఉండగా స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. ఆదివారం కావడంతో సర్వీసింగ్ సెంటర్ మూసి ఉన్నది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించాలి

శిల్పారామంలో ఆలిండియా క్రాఫ్ట్స్ మేళా ప్రారంభించిన మంత్రి తుమ్మల

శిల్పారామంలో మేళాను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొండాపూర్, డిసెంబర్ 15: మాదాపూర్‌లోని శిల్పారామంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నేషనల్ జ్యూట్ బోర్డు, శిల్పారామాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళాను ఆదివారం హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు కొనసాగే ఈ మేళాలో దేశంలోని 20 రాష్ట్రాల నుంచి విచ్చేసిన చేనేత, హస్తకళాకారులు తమ ఉత్పత్తులను వినియోగదారులకు సరసమైన ధరలకు అందించనున్నారు. మేళాలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ తంజావూరు ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకోనున్నారు. కార్యక్రమంలో శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు, వీవర్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ అరుణ్‌కుమార్, శిల్పారామం జనరల్ మేనేజర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపెట్టి జైపాల్

చిక్కడపల్లి, డిసెంబర్ 15: వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహిస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపెట్టి జైపాల్ అన్నారు. జనవరి 11వ తేదీన వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తుందని, బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్సవ కమిటీని ఏర్పాటుకు అన్ని వడ్డెర సంఘాల నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనంగా జయంతిని నిర్వహించాలని సమావేశంలో నాయకులు నిర్ణయించారు. నిర్వాహకులు చల్లంగుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘాల అధ్యక్షులు, నాయకులు శివారత్రి అవిలమల్లు, మొగిలి సమ్మయ్య, రాజ్యలక్ష్మి, వేములయాదయ్య, ఓర్సు శ్రీనివాస్, వేముల వెంకటేశ్, ఎత్తితి అంతయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్, వెంకటేశ్, రాములు, ఎల్లయ్య, శేకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిగ్‌బాస్ ఫైనల్స్‌కు భారీ బందోబస్తు

అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద నిషేధాజ్ఞలు

బంజారాహిల్స్, డిసెంబర్ 15: బిగ్‌బాస్ ఫైనల్స్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జూబ్లీహిల్స్ రోడ్ నం.5లోని అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గత ఏడాది బిగ్‌బాస్ టైటిల్‌ను పల్లవి ప్రశాంత్ గెలిచిన సందర్భంగా భారీఎత్తున హింస చెలరేగడంతోపాటు ఆస్తులు ధ్వంసం కావడం, పోలీసుల సూచనలు బేఖాతరు చేస్తూ వేలాది మంది అభిమానులు ర్యాలీ నిర్వహించడం తదితర ఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగవద్దనే ఉద్దేశంతో నిర్వాహకులకు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు. బిగ్‌బాస్ పోటీదారులను ఒకేసారి బయటకు పంపించవద్దని, ఫైనల్స్ ముగిసిన వెంటనే వేర్వేరుగా వారిని పంపించాలని సూచించారు. ఎలాంటి ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదని, అన్నపూర్ణ స్టూడియోస్ చుట్టుపక్కల నిషేధాజ్ఞలు విధించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అదనపు బలగాలను రప్పించారు. బంజారాహిల్స్ రోడ్ నం.2 నుంచి అన్నపూర్ణ స్టూడియోస్‌కు వచ్చే రోడ్డులో రాకపోకలను నియంత్రించి బారికేడ్లు ఏర్పాటు చేశారు. కృష్ణానగర్ నుంచి అన్నపూర్ణ స్టూడియోస్‌కు వెళ్లే రోడ్డును బారికేడ్లతో మూసేశారు. ఎక్కువ మంది గుమికూడకుండా ఎప్పటికప్పుడు వారిని చెదరగొట్టారు. ఎలాంటి అల్లర్లు జరిగినా బిగ్‌బాస్ నిర్వాహకులదే బాధ్యత అని స్పష్టమైన హెచ్చరికలు చేశారు.

అన్నపూర్ణ స్టూడియోస్ సమీపంలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, డిసెంబర్ 15: కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఇంట్లో రూ.7.50లక్షల నగదు మాయమైంది. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లోని న్యాయవిహార్ కింది భాగంలోని భరణి లే అవుట్‌లో నివాసం ఉంటున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నాలుగురోజుల కిందట రూ.7.50లక్షల నగదుతో ఉన్న కవర్‌ను టేబుల్ మీద పెట్టి మర్చిపోయాడు. మరుసటిరోజు పనిమీద బయటకు వెళ్లిన తర్వాత నగదుతో ఉన్న కవర్ గురించి గుర్తుకువచ్చింది. ఇంట్లో పెట్టాను కదా ఎక్కడ పోతుందనే ధీమాగా ఉన్న జైపాల్ యాదవ్ పని బిజీలో పట్టించుకోలేదు. కాగా, శనివారం సాయంత్రం ఇంట్లో డబ్బు కోసం చూడగా కనిపించలేదు. కుటుంబసభ్యులను వాకబు చేయగా తమకు తెలియదని చెప్పారు. దీంతో తన ఇంట్లో చోరీ జరిగిందంటూ జైపాల్ యాదవ్ శనివారం రాత్రి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఇంట్లో పనిమనుషులు తీశారా? లేక మరెవరైనా తీశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సమీపంలోని సీసీ పుటేజీని పరిశీలిస్తున్నారు.

## ఫోన్ విషయంలో అన్నదమ్ముల గొడవ

తండ్రి మందలింపు.. కుమారుడి ఆత్మహత్య

సాయికృష్ణ(ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్ 15: ఫోన్ విషయంలో అన్నదమ్ముళ్లు గొడవపడ్డారు.. వద్దని తండ్రి మందలించడంతో మనస్థాపం చెందిన కుమారుడు యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి జమ్మిగడ్డలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం.. జమ్మిగడ్డలోని బీజేనగర్ కాలనీలో వెంకటేశ్, భార్య, ముగ్గురు కుమారులైన సాయికుమార్, సాయికృష్ణ, రాకేశ్‌తో కలిసి నివస్తున్నారు. ఈనెల 14వ తేదీన ఫోన్ విషయంలో కుమారులు గొడవపడుతుండటంతో వద్దని తండ్రి వారించాడు. ఈ క్రమంలో పెద్దవాడు అయిన సాయికృష్ణను ఏదో ఒక పని చేసుకుని బతకాలని చెప్పడంతో మనస్థాపం చెందిన సాయికృష్ణ(18) రాత్రి 9గంటల సమయంలో యాసిడ్‌ని తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు గుర్తించి సాయికృష్ణను సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించాలని వైద్యులు సూచించడంతో అక్కడికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికకు వేధింపులు.. ఒకరి అరెస్ట్

మన్సూరాబాద్, డిసెంబర్ 15: ఓ బాలికను వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా, పోలేపల్లి, సాయికృష్ణానగర్‌కు చెందిన యలమల్ల సతీశ్(34) గత కొన్ని రోజులుగా మన్సూరాబాద్‌లో నివాసముండే అక్క, బావల వద్ద ఉంటున్నాడు. సతీశ్ జులాయిగా తిరుగుతూ మన్సూరాబాద్‌కు చెందిన బాలిక(13) వెంటపడుతూ వేధించేవాడు. అంతటితో ఆగకుండా బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడటం, రాత్రి సమయాల్లో ఇంటి తలుపులు కొడుతూ సదరు బాలిక పేరును గట్టిగా అరుస్తూ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో సతీశ్ ప్రవర్తనపై అక్టోబర్ నెలలో బాలిక తల్లిదండ్రులు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సతీశ్ దుబాయ్‌లో ఉండే అక్క వద్దకు వెళ్లిపోయాడు. గొడవ సద్దుమణిగిందనుకున్న సతీశ్ వారం రోజుల కిందట తిరిగి మన్సూరాబాద్‌కు వచ్చాడు. దీంతో ఎల్బీనగర్ పోలీసులు సతీశ్‌ను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

## సస్పెండైనా బుద్ధి మారలేదు

వ్యభిచార గృహంపై దాడి.. నిందితుడి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ): వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఓ సస్పెండైన పోలీస్ కానిస్టేబుల్